ఎప్పటికప్పుడు డ్రైనేజీ మురుగు తొలగింపు


కిస్మత్‌పూర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

- డ్రైనేజీల్లో చెత్త, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలను వేయొద్దు
- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: డ్రైనేజీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడూ తొలగిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పూర్, పీరంచెరువు, జీఎస్ఎన్‌యూఆర్‌ఎంలలో జరుగుతున్న డ్రైనేజీ పనులను మంగళవారం పర్య వేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. డ్రైనేజీ వ్యవస్థను ప్రత్యేక వాహనాల ద్వారా శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. అవి పేరుకుపో వడం వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహించే ప్రమాదం ఉందన్నారు. ప్రజలంతా బాధ్యతాయు తంగా వ్యవహరించాలన్నారు. ప్రజలకు ఇబ్బం దులు కలుగకుండా అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేశ్, శానిటరీ జవాన్ జగన్, డ్రైనేజీ టీం కాళీదాసు, సంతోష్, పోచయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 31.5 లక్షలకు తైబజార్ వేలం

మణికొండ: వారాంతం సంతలో తైబజార్ వసూలు చేసుకునేందుకు మంగళవారం వేలం పాట నిర్వహిం చారు. ఇందులో 16 మంది పాల్గొన్నట్లు మణికొండ మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్‌కుమార్ తెలిపారు. మహమ్మద్ దస్తగిరి రూ. 31.5 లక్షలకు వేలంను దక్కిం చుకున్నారని చెప్పారు. వేలం దక్కించుకున్న వారు రోజు వారిగా జరిగే వారంతం సంతలలో మాత్రమే తైబజార్ వసూలు చేయాలని సూచించారు. వీరికి 2025 మార్చి 31వ తేదీ వరకు గుడువు ఉంటుంద న్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

రాజేంద్రనగర్: బక్రీద్ సందర్భంగా పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్ మంగళవారం కొనసాగింది. సోమవారం ఉదయం నుంచి స్పెషల్ డ్రైవ్ సందర్భంగా జం తువుల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తు న్నారు. బుధవారం సాయంత్రం వరకు ఈ డ్రైవ్‌ను కొనసాగించాలని ఉప కమిషనర్ రవి కుమార్ అధికారులకు ఆదేశించారు. అధి కారులు కార్యాలయంలోనే అందుబాటులో ఉం డి ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని సూచిం చారు. ఐదు జేసీబీల ద్వారా వ్యర్థాలను టిప్ప ర్లలో తరలిస్తున్నారు.

పన్ను చెల్లించు.. అభివృద్ధికి సహకరించు

సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆస్తిపన్ను చెల్లింపుదారులు సకాలంలో పన్ను చెల్లించి జీహెచ్‌ఎంసీ అభివృద్ధికి సహకరించాలని ఉప కమిషనర్ రవి కుమార్ కోరారు. ఈ నెల 30వ తేదీ వరకు ఇంటి పన్నులు చెల్లిస్తే ఎలాంటి అప రాధ రుసుం ఉండదన్నారు. సర్కిల్ కార్యాలయం లో మంగళవారం ఆయన బిల్లు కలెక్టర్లతో సమావే శమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రతి బిల్ కలెక్టర్‌కు టార్గెట్ విధించామని, దానిని తప్పనిసరిగా రీచ్ అవ్వాలని సూచించారు. జూన్ నెలకు రూ.4 కోట్లు వసూళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకనుగుణంగా వసూళ్లను పెంచాలన్నారు. ఎలాంటి ఇబ్బందు లున్నా నేరుగా తన దృష్టికి తేవాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చ రించారు. సర్కిల్ కార్యాలయానికి రూ.64 కోట్ల టార్గెట్ విధించారని, ప్రస్తుతం రూ.23 కోట్ల ఆస్తి పన్ను మాత్రమే వసూలైందన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో లక్ష్యాన్ని చేరుకోవాల న్నారు. సమావేశంలో బిల్లు కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్ : శ్మశాన వాటిక, పార్కు, నాలా స్థలా లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ఆర్డీఓ, తహ సీల్దార్, జీహెచ్‌ఎంసీ సర్కిల్ ఉప కమిషనర్‌లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సం దర్భంగా బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు బాబురావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సీనియర్ నాయకులు జోగి రవి మాట్లాడుతూ.. ఉప్పర్‌పల్లి సర్వే నెంబర్ 144లో స్థల యజమాని పాపయ్య 500 గజాల స్థలాన్ని శ్మశాన వాటిక కోసం అందించారన్నారు. నాటి నుంచి చాకలి వారు ఈ స్థలాన్ని శ్మశాన వాటికగా ఉపయోగిస్తు న్నట్లు తెలిపారు. ఈ స్థలంలో కొందరు కబ్జా చేశారని ఆరోపించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలకు చెందిన నిర్వాహకులు పార్కు స్థలం, నాలా స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని తెలి పారు. ప్రస్తుతం శ్మశాన వాటికలోకి వెళ్లడానికి దారి కూడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిలదీస్తే దాడులు దిగుతున్నారని వివరిం చారు. అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసు కోవాలన్నారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎమ్మెల్యే గాంధీ

రాయదుర్గం: శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవ ర్గంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రాంగూడలో సుమ ధుర అపార్ట్‌మెంట్స్‌లో నెలకొన్న సమస్యలపై అపా ర్ట్‌మెంట్‌వాసులు, విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమ ధుర అపార్ట్‌మెంట్స్ వాసులు మాట్లాడుతూ రోజుకి 18 సార్లు కరెంటు పోతోందని, లో ఓల్టేజీ అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలను పరిశీలిం చి వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏడీఈ చరణ్, ఏఈ వేణుగోపాల్, గచ్చిబౌ లి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టిసాయిబాబా, బీఆర్ఎస్ నాయకులు గణేష్‌ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ, నరేష్, నారాయణ, గోవింద్, రామిరెడ్డి, సుమధుర అపార్ట్‌మెంట్స్ చైర్మన్ పివిచౌదరి, రామారావు, దేవిరెడ్డి, సుబ్బా రెడ్డి, ప్రదీప్‌కుమార్, ఎంఎస్‌రావు, రాంనారాయ ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌తో పరేషాన్


మధుబన్‌కాలనీ ప్రధాన రహదారిపై మట్టికుప్పలు

- రోడ్లపక్కనే భవన నిర్మాణ వ్యర్థాలు
- రాత్రిపూట వాహనాల ద్వారా తరలింపు
- ఇతర వ్యర్థాలతో దుర్వాసన


రహదారులపై సంచులల్లో జంతువుల కళేబరాలు

మైలార్‌దేవ్‌పల్లి: నిర్మాణ సమయంలో ఇంటిని కూల్చి వాటి వ్యర్థాలను రోడ్లకు ఇరువైపులా పారబోస్తున్నారు. రోడ్లు భవన నిర్మాణ వ్యర్థాల డం పింగ్ యార్డులుగా మారుతున్నాయి. మైలార్‌దేవ్‌ప ల్లి డివిజన్ పరిధిలోని మధుబన్‌కాలనీ, ఎర్రకుంట, టీఎన్జీఓస్ కాలనీ, బాబుల్‌రెడ్డి నగర్ వంటి కాల నీల్లో రాత్రి సమయంలో కొందరు నిర్మాణ వర్థా లను రోడ్లపక్కనే వేసి వెళ్తున్నారు. గతంలో జీహెచ్ ఎంసీ అధికారులు రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు వేసే వాహనాలకు జరిమానా విధించారు. దీంతో కొన్ని రోజులు వ్యర్థాలు వేయకుండా ఆగాయి. మళ్లీ ఈ మధ్య కాలంలో రోడ్లపై ఎక్కడపడితే అక్కడ మట్టి కుప్పలను పోస్తున్నారు. నిర్మాణ వ్యర్థాలతో పాటు జంతువుల వ్యర్థాలను కూడా వేస్తున్నారు. దీంతో ఆ ప్రదేశంలో దుర్వాసన వెదజల్లుతుంది. కొన్ని రహదారులల్లో పెద్ద బండరాళ్లను కూడా వేసి వెళ్త న్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి భవన నిర్మాణ వ్యర్థాలను వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అర్ధరాత్రి వ్యర్థాలను వేస్తున్నారు



రాత్రి సమయంలో కొందరు వాహనాలతో మధుబన్ కాలనీ ప్రధాన రహదారిపై నిర్మాణ వ్యర్థాలు తీసుకొచ్చి వేస్తున్నారు. దీంతో రోడ్లు పూర్తిగా అపరిశుభ్రంగా మా రుతున్నాయి. జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలి.

– విజయ్‌కుమార్, మధుబన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

చర్యలు తీసుకుంటాం



రోడ్లపై నిర్మాణాల వ్యర్థాలు వేసే వారిపై చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలు రోడ్లపై వేసే వారిపై నిఘాతో అరికడతాం. రోడ్లపై వేసే వారి వాహనాల ఫొటోలను తీసి జీహెచ్‌ఎంసీ అధికారులకు వాట్సాప్ ద్వారా ఎవరైనా తెలియజేయవచ్చు.

– రవికుమార్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్

డ్రైనేజీల ఆధునీకరణేది?

చిన్నపాటి వర్షాలకే పొంగిపొర్లుతున్న మురుగు

- నాటి డ్రైనేజీలే నేడు దిక్కు
- పెరిగిన గృహనిర్మాణాలు
- అనుగుణంగా లేని డ్రైనేజీ వ్యవస్థ
- అధికారులు చొరవ చూపాలని స్థానికుల వేడుకోలు


మురుగు కాల్వలు పగిలి రోడ్డుపై పారు తున్న మురుగునీరు

అత్తాపూర్: డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించక పోవడంతో చిన్నచిన్న వర్షాలకే రోడ్లు మురుగు నీటితో దర్శనమిస్తున్నాయి. దుర్వా సనతో ఆ ప్రాంత ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు జనాభా తక్కువ ఉండటంతో సమస్య అం తగా లేదు. పెరిగిన గృహ నిర్మాణాలకు అను గుణంగా డ్రైనేజీల ఆధునీకరణ లేకపోవడం తో సమస్య జఠిలంగా మారింది. గ్రామ పం చాయతీ తర్వాత హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజేంద్రనగర్ సర్కిల్ పరి ధిలోని విలీనమైన నేపథ్యం.. అప్పటి కచ్చా మోరీలే ఇప్పటికీ వాడుకంలో ఉన్నాయి. గ్రామ పంచాయతీ సమయంలో 300 గజాల నుంచి 500 –1000 గజాల వరకు వారి అవస రాలను బట్టి నిర్మించుకునేవారు.

- జీహెచ్‌ఎంసీలో విలీనంతో పెను మార్పులు రావడంతో ఆకాశాన్ని అంటే నిర్మాణాలు జరుగుతున్నాయి. పూర్వ కాలంలో వందల గజాల స్థలంలో ఒక నిర్మాణం మాత్రమే ఉండేది. ప్రస్తుత కాలంలో అదే స్థలంలో జీప్లస్ 10 ఫ్లోర్లలో పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు వెలిశాయి. ఇండి పెండెంట్ హౌస్‌లో పది మంది వరకు నివాసం ఉంటూ వారికి అనుగుణంగా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టారు. అదే 500 నుంచి 1000 గజాల స్థలంలో బహుళ అం తస్తుల నిర్మాణాలతో అక్కడ వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయి. వారి అవస రాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించలేదు. దీనికి తోడు అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయకపోవడం కూడా సమస్య మరింత తీవ్రమైంది. దీం తో డ్రైనేజీ పైపులైన్లు ఎక్కడికక్కడ పగిలి మురుగునీరు రోడ్లపై పారుతుంది. ఇప్ప టికైనా అధికారులు పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీక రించాలని స్థానికులు కోరుతున్నారు.

రేపు నాగులమ్మ ఆలయ వార్షికోత్సవం

మణికొండ: మణికొండ క్వార్టర్స్ వద్ద ఉన్న నాగులమ్మ దేవాలయ 17వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం, 11 గంటలకు అలంకరణ, మధ్యాహ్నం 12 గం టల నుంచి అన్నప్రసాదం పంపిణీ ఉంటుం దని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవం తం చేయాలని కోరారు.

చెట్టు కూలి వ్యక్తికి గాయాలు

గోల్కొండ: గోల్కొండ ఎండిలైన్స్‌లో ఓ భారీ చెట్టు నేలకూలింది. ఈ ఘటనలో ఓ ఇంటి గోడ పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో గోడ పక్కన నిలుచుకున్న ఓ వ్యక్తికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గోల్కొండ ఎండిలైన్స్ ఎం జేపీ డైరీ ప్రొడక్ట్స్ ఎదురుగా ఉన్న ఓ భారీ వృ క్షం పెద్ద చప్పుడుతో ఓ ఇంటి ప్రహరీపై కూలిం ది. అయితే ఆ సమయంలో గోడ పక్కన నిలిచి ఉన్న ఓ వ్యక్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి.

ఆసిఫ్‌నగర్ ఏసీపీని సస్పెండ్ చేయాలి

అబిడ్స్: కార్వాన్ బీజేపీ ఇన్‌చార్జి ఠాకూర్ అమ ర్‌సింగ్‌తో, స్థానిక వ్యాపారులతో అమర్యా దగా ప్రవర్తించిన ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏసీపీ కిషన్‌కుమార్‌ను సస్పెండ్ చేయాలని గుడిమ ల్కాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జి.సునీల్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం తన కార్యాలయంలో సునీల్‌యాదవ్ మాట్లాడు తూ..ఏసీపీ కిషన్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ రవిగుప్తా, నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికు ఫిర్యాదు చేశామన్నారు. కార్వాన్ నియోజ కవర్గం బీజేపీ ఇన్‌చార్జిగా ఉంటూ గతంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన అమర్‌సింగ్‌పై, స్థానిక వ్యాపారులపై ఏసీపీ కిషన్‌కుమార్ దురుసుగా ప్రవర్తించడం దారుణమన్నారు. ఏసీపీపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ కేం ద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజ య్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. అమర్యా దగా ప్రవర్తించిన కిషన్‌కుమార్‌పై విచారణ జరిపే విధంగా పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు బండి సంజయ్ ఆదేశాలు ఇచ్చారని సునీల్ యాదవ్ తెలిపారు.

పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలి


హకీంపేట్‌లో డ్రైనేజీ లైన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్ తదితరులు

గోల్కొండ: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన బల్దియా అధికారులు, మజ్లిస్ నాయకులతో కలిసి హకీంపేట్, న్యూ హకీం పేట్, ఎస్ఎస్ఎఫ్ కాలనీ తదితర ప్రాం తాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో మధ్యలో ఆగిపోయిన అభివృద్ధి పనులు, రోడ్లపై నిలిచి ఉన్న బుర దను చూసి అధికారులపై మండిపడ్డారు. ప్రజా సమస్యలను తీర్చడానికి తాను ప్రభుత్వం నుంచి నిధులు సాధించి అభివృ ద్ధి పనులు ప్రారంభిస్తున్నాని అయితే అధికా రుల నిర్లక్ష్యం కారణంగా పనులు సకాలం లో పూర్తి కావడం లేదన్నారు. ఉన్నతాధికా రుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గత రెం డు నెలల నుంచి తాను రానున్న వర్షాకాలం లో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను కోరుతున్నానన్నారు. అయితే అధికారుల నుంచి స్పందన మాత్రం నామ మాత్రంగా ఉంటుందని ఆయన అన్నారు. డ్రైనేజీలు పొంగిపోర్లడం, సర్వసాధారణం అయిపోయిందని ఆయన అన్నారు. రోడ్లపై గుంతలకు ప్యాచ్‌వర్క్‌లు జరగడం లేదని ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పలు వురు అధికారులు కార్యాలయాలకే పరిమిత ముఫుతున్నారన్నారు. బస్తీలు, కాలనీల్లో తన వెంట పర్యటించాలని కోరినప్పుడు మాత్రమే అధికారులు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

'ఆషాఢ మాసం బోనాలు ఘనంగా నిర్వహిస్తాం'


రాకేశ్ తివారీ

చార్మినార్: ఆషాఢ మాసం బోనాల ఉత్సవా లను కనుల పండువగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని సుల్తాన్‌షాహి జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ రాకేశ్ తివారీ అన్నారు. కొన్నేళ్లుగా ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహి స్తున్నామని..ఈసారి కూడా మరింత ఘనం గా బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించ డానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జులై 28న అమ్మవారికి బోనాల సమర్పణ, 29న అమ్మవారి ఘటాల సామూహిక ఊరే గింపు కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వ హించనున్నామన్నారు.

నూతన కార్యవర్గం..

ఈసారి జరిగే ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలకు ఆలయ కమిటీ నూతన కార్య వర్గం ఏర్పడింది. సుల్తాన్‌షాహి జగదాం బ ఆలయ కమిటీ చైర్మన్‌గా రాకేశ్ తివారీ నియమితులయ్యారు. అధ్యక్షుడిగా ఆలకంటి అమరేశ్వర్, ఉపాధ్య క్షులుగా ఎం.వరదరాజ్, జే.శ్రీరాములు చారి, ప్రధాన కార్యదర్శిగా రాజేష్ తివారీ, సంయుక్త కార్యదర్శిగా ఎం.కృష్ణ ముదిరాజ్, కోశాధికారిగా ఆకుల వేణుగోపాల్, సలహా దారులుగా రంజిత్ సింగ్, పంతులు వెంకట రమణ తదితరులు నియమితులయ్యారని చైర్మన్ రాకేశ్ తివారి తెలిపారు.

కోట బోనాలకు భారీ ఏర్పాట్లు

- ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉత్సవాలు
- ముస్తాబవుతున్న ఆలయం
- జులై 7వ తేదీ నుంచి షురూ



గోల్కొండ: బోనాల పండుగ అంటే గుర్తుకు వచ్చేది గోల్కొండ కోట. తెలంగాణలో గోల్కొండ కోట నుంచే బోనాల ఉత్సవాలు మొట్టమొదటిసారిగా ప్రారంభమవుతాయి. తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం గోల్కొండ కోటలో కొలువుదీరి ఉన్న శ్రీ జగ దాంబిక మహంకాళీ అమ్మవార్ల బోనాలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండు గగా ప్రకటించడంతో బోనాలకు మరింత ప్రచారం లభించింది. కుతుబ్‌షాహీ రాజుల కాలం నుంచి కోటలో అమ్మవార్లకు బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అస ఫ్‌జాహీ వంశానికి చెందిన నిజాం పాలకులు సైతం ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే వారని ప్రతీతీ. కోటలో జగదాంబిక అమ్మవారు, మరోవైపు మహం కాళీ అమ్మవార్లు కొలువుదీరి ఉన్నారు. అమ్మవార్ల దర్శనానికి తెలంగాణ నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. అమ్మవా రికి మొత్తం తొమ్మిది పూజలు నిర్వహిస్తారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యం లో జరిగే ఈ పూజల సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకుంటారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో..

తెలంగాణ ఆవిర్భావం అనంతరం గోల్కొం డ కోట అమ్మవార్ల ఆషాఢ మాసం జాతర ఉత్సవాలు దేవాదాయ శాఖ వారు నిర్వహి స్తున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి ఏటా బోనాల సందర్భంగా అమ్మవా రికి హుండీ ద్వారా ఆదాయం పెరుగుతూనే ఉంది. తెలంగాణ ప్రభుత్వం అమ్మవారికి ప్రత్యేకంగా భారీ ఊరేగింపుతో పట్టు వ స్త్రాలు సమర్పిస్తారు. రాష్ట్ర మంత్రి ఆధ్వర్యం లో పట్టు వస్త్రాలు భారీ ఊరేగింపుతో అమ్మ వారికి సమర్పించడం జరుగుతుంది.

వృత్తిపని వారి పాత్ర కీలకం..

కోట బోనాల నిర్వహణలో వృత్తిపని వారి పాత్ర ఎంతో కీలకం. కమ్మరి, వడ్రంగి, కం సాలి, చాకలితో పాటు వివిధ రకాల కులవృ త్తులకు చెందిన పనివారు అమ్మవారి ఆలయ అలంకరణ, ఇతర పనులు నిర్వహిస్తుంటారు. కాగా వృత్తి పని వారు వంశపారపర్యంగా విధులు నిర్వహించడం ప్రత్యేకం. వీరి సేవలను గుర్తించిన దేవా దాయ శాఖ వృత్తిపని వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడమే కాకుండా బోనాల సం దర్భంగా వారికి గౌరవ వేతనం కూడా ప్రతి యేటా ఇస్తున్నారు.

మొత్తం తొమ్మిది పూజలు..

అమ్మవారికి ఆషాఢ బోనాల జాతర ఉత్సవా సందర్భంగా మొత్తం తొమ్మిది పూజలు నిర్వహిస్తారు. మొదటి పూజ జులై 7వ తేదీ ఆదివారం, రెండో పూజ జులై 11 గురువా రం, మూడవ పూజ జులై 14 ఆదివారం, నాల్గొవ పూజ జులై 18 గురువారం, అయిదవ పూజ జులై 21 ఆదివారం, ఆరవ పూజ జులై 25వ తేదీ గురువారం, ఏడవ పూజ జులై 28వ తేదీ ఆదివారం, ఎనిమిదవ పూజ ఆగస్టు 1న గురువారం, చివరిదైన తొమ్మిదవ పూజ ఆగస్టు 4వ తేదీన ఆదివారం ఉంటుంది.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

బండ్లగూడ: కిస్మత్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాం తాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు సాయిబాబానగర్ కాలనీ, ట్రంప్ విల్లాస్, రామ్‌కీ, డిఫెన్స్ కాలనీ, ఆర్‌వీ నిలయం, ఎల్‌వీ ప్రసాద్, దర్గా, నమహా విల్లాస్, ఇన్‌డోర్ విల్లాస్ తదితర ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంత రాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బం దికి సహకరించాలని కోరారు.

రేపు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

మణికొండ: ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు పిల్లలకు గురువారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయను న్నట్లు గండిపేట మండల వైద్యాధికారి పద్మజ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పిల్లల ఎదుగుదల సరిగా లేకుండా ఇబ్బంది పడటం, రక్తహీనత, సం పూర్ణ శక్తి లేకుండా జీవించేలా చేసే నులి పురుగులను నివారించేం దుకు ప్రజలు సహకరించాలన్నారు. మాత్రలను పాఠశాలలు, అం గన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో అందుబాటులో ఉంచుతామ న్నారు. గురువారం మాత్రలు తీసుకోలేని వారికి 27న బస్తీ దవాఖానల్లో అందుబాటులో ఉంటాయన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలు నిలిపివేయాలి


తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

శంషాబాద్: మండలంలోని మదన్‌పల్లి గ్రామానికి చెందిన నల్లచె రువులో మట్టి అక్రమ తవ్వకాలను నిలిపి వేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. వందేళ్లుగా చెరువుకు సంబం ధించిన హక్కులన్నీ గ్రామస్తులకు ఉన్నాయన్నారు. ఇతర ప్రాం తాల నుంచి వచ్చి మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో రవినాయక్, కె. వెంకటేశ్, శంక రయ్య, చిన్న, లాలుసింగ్, బాలునాయక్ తదితరులున్నారు.

నేడు డయల్ ఆర్టీసీ డీఎం

గోల్కొండ: ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేం దుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆర్టీసీ మెహిదీపట్నం డిపో మేనేజర్ బి.వి.కె. మూర్తి అన్నారు. ఇందులో భాగంగానే ప్రతినెలా డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన వస్తుంద న్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు, కళాశాలల విద్యార్థుల తల్లిదం డ్రుల నుంచి సలహాలు, సూచనలు వస్తున్నాయన్నారు. వాటిని పరిశీలించి వారు కోరిన రూట్‌లలో బస్సు సర్వీసులను ప్రారం భించామని ఆయన తెలిపారు. డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్య క్రమంలో నేడు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తు న్నామని ఇందులో తానే స్వయంగా పాల్గొని ఫోన్‌లు చేసిన వారికి అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. 9959226133లో ఫోన్ చేయవచ్చునని ఆయన సూచించారు.

ఘనంగా రేణుకాఎల్లమ్మ కల్యాణం


కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, బీఆర్ఎస్ నాయకులు

రాయదుర్గం: మధురానగర్‌లో రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్స వంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీని యర్ నాయకులు పెద్దగోని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, బీఆర్ఎస్ నాయకులు సాయిబాబా,గణేష్, శ్రీనివాస్‌యాదవ్‌లను ఘనంగా సత్కరించారు. దారుగుపల్లి నరేష్, నారాయణ, గోవింద్, స్థానికులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సమావేశం

గచ్చిబౌలి: మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరా వాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మసీద్‌బండలో బీజేపీ శేరిలింగం పల్లి నియోజకవర్గం కన్వీనర్ రాఘవేంద్రరావు, ఇంచార్జీ ఎం.ర వికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రధాన నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 20న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజ య్‌లు హైదరాబాద్‌కు వస్తున్నారని వారికి ఘన స్వాగతం పల కాలన్నారు. డివిజన్లలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు. పార్టీ సీనియర్ నాయ కులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మణిభూషణ్, రామరాజు, నవతారెడ్డి, వెలగ శ్రీనివాస్, శ్రీధర్, ఆంజనేయులు, నవీన్‌గౌడ్, కృష్ణ ముదిరాజ్, రాజుశెట్టి తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తరలించండి



గోల్కొండ: గోల్కొండ రేతిగల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గేటు ముందు, ప్రహరీ పొడవునా చెత్త డంపింగ్ జరుగుతుంది. అయితే ఈ చెత్తను తరలించకుండా అలాగే వదిలేస్తున్నారు. దీం తో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు దుర్గంధంతో ఇబ్బందులు పడు తున్నారు. గోల్కొండలో పారిశుద్ధ్యం పనులను ఎక్స్రోరా అనే సం స్థ వారు నిర్వహిస్తున్నారు. అయితే ఇక్కడ జరుగుతున్న చెత్త డం పింగ్, చెత్త తరలింపు వారి ఇష్టారాజ్యంపైనే జరుగుతుందని పలు వురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చెత్త డంపింగ్‌తో పాటు చెత్త తరలింపును పారిశుద్ధ్యం అధికారులు పరిశీలించాలని విద్యార్థులు సైతం కోరుతున్నారు.